గౌరవనీయన్యాయమూర్తిశ్రీ. ఆర్. సుభాష్ రెడ్డి

మరియు

గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ .ఎ. శంకర్ నారాయణ

సి.ఏం.ఏ.నెంబరు.250/2015.

తీర్పు:

(గౌరవ న్యాయమూర్తి శ్రీ ఆర్.సుభాష్ రెడ్డి ద్వారా వెలువరించబడినది)

విద్యావంతులు IVవ అదనపు జిల్లా న్యాయమూర్తి, కాకినాడ తేది.07-10-2014న జారీ చేసిన, ఓ.ఎస్.నెం.3/2014లోని ఐ.ఏ.నెం.9/2014లోని, ఉత్తర్వుపై అందలి ప్రతివాదుల ద్వారా ప్రస్తుత సివిల్ మిస్లేనియస్ అప్పీలుగా దాఖలు చేయబడినది.

2. జి.మూలపాలెం వద్ద, ఎక్కువ ఎత్తులో వంతెనకు సంబంధించి, తేది.16-09-2013, ఎన్.ఐ.టి. నెం.ఇ-ఐ.ఎన్.-సి(ఆర్ మరియు బి) గ్రామీణ రోడ్లు/77/నా బార్డ్/2013-14,లో టెండర్ ప్రక్రియ కొనసాగుటను అనుసరించుట నుండి,ప్రస్తుత అప్పీలుదారులను (ప్రతివాదులు) నిరోధించు చూ తాత్కాలిక నిషేదోత్తర్వులను కోరుతూ, సివిల్ ప్రొసీజర్ కోడ్, 1908,తో సెక్షన్ 115తో చదువబడు, ఆర్డర్ XXXIX, నిబంధనలు 1 మరియు 2 క్రింద పైన పేర్కొన్న ఐ.ఎ.ను, ప్రస్తుత ప్రతివాది (వాది) దాఖలు చేసెను.

3. సవాలు చేయబడిన ఉత్తర్వు ద్వారా, ఇరు పక్షములను వినిన తదుపరి, విచారణ కోర్టు తాత్కాలిక నిషేధ ఉత్తర్వును అనుమతించెను

4. తేది.16-09-2013. టెండర్ ప్రకటనకు, ఎటువంటి స్పందన లేనందు వలన, దాని కొనసాగింపుకు ఎటువంటి చర్యలు తీసుకొనబడలేదనియు, మరియు ఆ తరువాత, అదే ప్రయోజనం కొరకు తేది.11-02-2015న తాజా టెండర్ ప్రకటన చేయబడినదనియు, అప్పీలు దారుల తరపున హాజరైన, ప్రాజ్ఞులు అడ్వకేట్ జనరల్ కు ప్రాతినిధ్యం వహిస్తున్న, ప్రస్తుత అప్పీలులో విద్యావంతుడైన న్యాయవాది వాదన

సమర్పించెను. దీనినే, ప్రతివాది యొక్క విద్యావంతుడైన న్యాయవాదిచే వివాద పర్చలేదు.

5.అంగీకరించినట్లుగానే, తేది.16-09-2013. టెండర్ ప్రకటనకు సంబంధించి ఎటువంటి తదుపరి చర్యలు తీసుకోనందున వలన, మరియు అదే పనిని అప్పగించుటకు తేది.11-02-2015న తాజా ప్రకటన జారీ చేయబడుట వలన, ఐ.ఎ.నెం.9/2014లో కోరబడిన అదే ఉపశమనం నిష్ఫలమైనది. కానీ, ఆ విధంగా చేయదల్చినట్లైతే, తాజా దరఖాస్తు ద్వారా అనుసరించుటకు ప్రతివాదికి స్వేచ్ఛ కలదు.

6. అందువలన, సవాలు చేయబడుతున్న ఉత్తర్వు రద్దు చేయబడినది మరియు అందులో కోరబడుతున్న సహాయము నిష్ఫలమైనందున, ఓ.ఎస్.నెం.3/2014లోని ఐ.ఎ.నెం.9/2014 కొట్టి వేయబడినది.

7. ఆ ప్రకారంగా, సివిల్ మిస్లేనియస్ అప్పీలు పరిష్కరించబడినది.ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వు లేవు.

8. ఆ క్రమంలో, ఇతర పిటిషన్లు ఏవైనా పెండింగ్ లో ఉన్నట్లయితే అవి ముగించబడినవి

ఆర్. సుభాష్ రెడ్డి, న్యాయమూర్తి

ఎ.శంకర్ నారాయణ, న్యాయమూర్తి

16 జూన్,2015